చంద్రబాబు పాలనంతా అవినీతే

- హామీలతో మోసం చేయడమే ఆయన నైజం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



రుద్రంపేట పంచాయతీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం రూరల్: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం రుద్రంపేట పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో వైఎస్సార్‌సీపీ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ రాగే పరశురాం, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులుతో కలసి ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనంతా అవినీతి అక్రమాలే అని ధ్వజమెత్తారు. అధికారం కోసం మోసపూరిత హామీలు గుప్పించడం అధికారంలోకి రాగానే హామీలను విస్మరించి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని ఆరోపించారు. అధికారం కోసం ఎవరినైనా మోసం చేయడానికి చంద్రబాబు వెనకాడరన్నారు. అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనంతా అవినీతి అక్రమాలే అన్నారు. అధికారం కోసం ఎన్ని అబద్ధాలు ఆడటానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలను ఏ విధంగా మోసం చేశారో అందరికీ తెలుసన్నారు. చంద్రబాబు ఎన్ని దొంగ హామీలు ఇచ్చినా నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే అభివృద్ధి సంక్షేమం కొనసాగుతాయని వెల్లడించారు.

నగరానికి దీటుగా పంచాయతీల అభివృద్ధి

అనంతపురం నగరానికి దీటుగా నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీలను అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. రుద్రంపేట పంచాయతీలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. గతంలో జరిగిన అభివృద్ధి తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ బాలాజీ, ఎంపీటీసీలు మహబూబీ, లక్ష్మీనారాయణమ్మ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్ మోహన్‌రెడ్డి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థ నాయక్ బీసీ సెల్ రీజినల్ కో–ఆర్డినేటర్ రమేష్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాధిక్‌వలి, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ హుస్సేన్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కుళ్లాయప్ప, వెంకటేష్ నాయక్, తిరుపతి నాయుడు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రకాష్‌రెడ్డికి బ్రహ్మరథం



బాలేపాళ్యం రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చిన జనం

- ముత్తువకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, కోనాపురం, పాతపాళ్యం, తగరకుంట, తూంచర్ల గ్రామాల్లో కొనసాగిన ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి పథకాలు వివరించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పాలనను చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని ముత్తువకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, కోనాపురం, పాతపాళ్యం, తగరకుంట, తూంచర్ల గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల్లో ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గతంలో టీడీపీకి పట్టున్న ముత్తువకుంట, తల్లిమడుగుల గ్రామాల్లో సైతం పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు గ్రామాల్లో ప్రచారం జోరుగా సాగింది.

బాబు అబద్ధపు హామీలు నమ్మకండి

అధికారం కోసం టీడీపీ నేత చంద్రబాబు ఇచ్చే అబద్ధపు హామీలను ఎవ్వరూ నమ్మవద్దని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ముత్తువకుంట్ల, తగరకుంట గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పాలనతో ప్రజలంతా వైఎస్సార్ సీపీవైపే ఉన్నారన్నారు. జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేని చంద్రబాబు మరోమారు అబద్ధపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. 2014 ఎన్నికల ముందుకు ఇదే కూటమి అండతో 600 అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. దీంతో 2019 ఎన్నికల్లో అతడిని ప్రజలు ఘోరంగా ఓడించారన్నారు. కాని సీఎం జగన్ ఎన్నికల సమయంలో చెప్పిన హామీల్లో 99 శాతం నెరవేర్చారని తెలిపారు. తామంతా ప్రజల ముందుకు వచ్చి ధైర్యంగా ఓటు అడుగుతున్నామన్నారు. ఇక గత టీడీపీ పాలనలో పరిటాల కుటుంబం రాప్తాడు నియోజక వర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. ఫ్యాక్షన్, వర్గకక్షలతో వారు ఈ ప్రాంతంలో రక్తపాతాన్ని సృష్టిస్తే, తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాతా వెనుకబడిన ఈ ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందించి సస్యశ్యామలంగా మార్చామన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి రాప్తాడు ఎమ్మెల్యేగా తనను, హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మ అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కురుబ సంఘం నాయకురాలు శివబాల, నరసింహాగౌడ్, ఎంపీపీ కుంపట్ల భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, అగ్రిబోర్డు చైర్మన్ వెంకటరాముడు, డైరెక్టర్ ప్రభాకర్, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, పార్టీ నాయకులు నాగముని, సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్యాలు, అనిల్, భాస్కర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, గోవిందురెడ్డి, పెద్దిరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించండి



పేరూరులో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రామగిరి: ఈ ఎన్నికల్లో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని పేరూరు పంచాయతీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేరూరు డ్యాంకు నీరివ్వడమే కాక మండల అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాప్తాడులో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, నాయకులు దాసరి మోహన్, రమేష్, మల్లికార్జున, బేగులరాజు, గుడుసాల వెంకటేశులు, వెంకటరెడ్డి, నారాయణ, వెంకటేష్, ముత్యాలు, పల్లినారాయణ, ఆనంద్, ముజుబుర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కే.హుస్సేన్ రెడ్డి

అనంతపురం: మంచి పుస్తకం జీవన నేస్తంగా దోహదపడుతుందని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ కే. హుస్సేన్ రెడ్డి అన్నారు. వర్సిటీలోని కంప్యూటర్ సైన్సెస్ విభాగం ప్రొఫెసర్ వి. రఘునాథ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణుడు రచించిన 'ఇంటెలిజెంట్ క్లాసిఫికేషన్ ఆఫ్ ఈ–మెయిల్ మోడల్స్ ఆఫ్‌డేటా మైగ్రేషన్ మెథడ్స్ ఫర్ స్పామ్ ఫిల్టరింగ్' అంశంపై పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కే. హుస్సేన్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఇటువంటి పుస్తకాలు పరిశోధన విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ.కృష్ణ కుమారి, డీన్ ఆఫ్ ఫిజికల్ సైన్సెస్ ప్రొఫెసర్ బి. సత్యనారాయణ, రూసా కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ సి.నాగరాజు, ప్రొఫెసర్ గీతాంజలి, సీడీసీ డీన్ ప్రొఫెసర్ కే.రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దగ్గుపాటికి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదు



37వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న మేయర్ వసీం

అనంతపురం కార్పొరేషన్: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నగర ప్రశాంతతకు భంగం కల్గించేలా వ్యవహరిస్తున్నారని మేయర్ వసీం ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నేత నగేష్‌పై హత్యాయత్నం దుర్మార్గమన్నారు. నేరచరిత్ర కల్గిన టీడీపీ అభ్యర్థి ప్రోద్బలంతోనే టీడీపీ నాయకులు రెచ్చిపోయారన్నారు. దగ్గుపాటికి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాలతో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, తదితర వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు శుక్రవారం శుక్రవారం నగరంలోని 37, 39వ డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్‌కుమార్ రెడ్డి, నాయకులు చింతకుంట మధు, భూమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఏ1రఫి, ఆర్వేటి సురేష్, హిదయతుల్లా, లక్ష్మీనారాయణ, విశ్వనాథ్, జిలాన్, ఆనంద్, భాస్కర్, మంజునాథ్, నాగార్జున, పెద్దన్న, హరి, సన్నీ, రఫి, శీన పాల్గొన్నారు.

తలుపు తట్టి సంక్షేమం అందించాం



ఎం.బండమీదపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న తోపుదుర్తి శైలజా రెడ్డి

రాప్తాడు: లబ్ధిదారుల ఇంటి తలుపు తట్టి వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ మహిళా నాయకురాలు తోపుదుర్తి శైలజా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎం.బండమీదపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీకి ఓటు వేస్తే కష్టాల కొని తెచ్చుకున్నట్లే అన్నారు. జగనన్న ప్రభుత్వంలో పథకాలు నేరుగా ఇంటి వద్దకే వస్తాయన్నారు. టీడీపీ ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని వచ్చినా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేది వైఎస్సార్‌సీపీ అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమాదేవి, ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, బీసీ సెల్ నాయకులు ఆది, మండల కన్వీనర్ శేఖర్, నాయకులు పక్కీరప్ప, సుబ్బారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సూరప్ప, నరసింహా రెడ్డి, పెద్ద సుబ్బారాయుడు, కిష్టప్ప, కరుణాకర్, ఈశ్వరయ్య, బీబీ నాగరాజు పాల్గొన్నారు.

పూలకుంటలో ఉత్సాహంగా ప్రచారం



తోపుదుర్తి నయనతారెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

రాప్తాడురూరల్: హిందూపురం ఎంపీ బోయ శాంత, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి మద్దతుగా శనివారం సాయంత్రం నుంచి రాత్రి దాకా అనంతపురం రూరల్ మండలం పూలకుంటలో జోరుగా ప్రచారం సాగింది. వైఎస్సార్‌సీపీ నాయకురాలు తోపుదుర్తి నయనతారెడ్డి ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థించారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగతాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాటప్పగారి కృష్టారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ చియ్యేడు కృష్టారెడ్డి, మండల కన్వీనర్ గోవింద రెడ్డి, ఉప్పరపల్లి సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, ఎంపీటీసీలు భారతి, రాగే రేవతి పెద్దప్ప, కందుకూరు ఉప సర్పంచ్ కేపీ ఓబులేసు, విజయభాస్కర్ రెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మలిరెడ్డి, రామ్‌ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓబిరెడ్డి, లింగాల గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, కాటప్ప గారి పెద్దకృష్టారెడ్డి, పోతిరెడ్డి, కాటప్ప గారి భాస్కర్ రెడ్డి, మద్దిరెడ్డి నరేంద్రరెడ్డి, బొద్రాయి శంకర్ రెడ్డి, సూరం శ్రీరామ్ రెడ్డి, చిన్న నరసింహా రెడ్డి, శెట్టిపల్లి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ప్రతిభ



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్ ప్రొఫెసర్ బి.దుర్గాప్రసాద్

అనంతపురం: జేఎన్‌టీయూ అనంతపురం–ఓటీపీఆర్ఐ విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరిచారు. 2023–24 విద్యా సంవత్సరంలో బీఫార్మసీ పూర్తి చేసిన శుక్రవారం విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 130 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా.. ఏకంగా 67 మంది విద్యార్థులకు దివీస్ ల్యాబొరేటరీలో కొలువులు దక్కాయి. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఓటీపీఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.దుర్గాప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.గోపీనాథ్, క్యాంపస్ ఇంటర్వ్యూ కో–ఆర్డినేటర్లు ఎం.మహేష్, ఈ.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

రామగిరి: మండలంలోని కుంటిమద్ది, పోలేపల్లి పంచాయతీల్లోని గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తారని పార్టీ మండల కన్వీనర్ కర్రా హనుమంత రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రచారం మొదలవుతుందన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

8వ డివిజన్‌లో..

అనంతపురం కార్పొరేషన్: 8వ డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 7 గంటలకు ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం నుంచి ప్రచారం మొదలవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



చెన్నేకొత్తపల్లి: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



కనగానపల్లి: వైఎస్సార్‌సీపీలో చేరిన వేపకుంట టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



రాప్తాడురూరల్: ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులు

కనగానపల్లి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. కేఎస్ పాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు గొని హనుమప్ప, వెంకటప్ప, సంజీవరెడ్డి, హనుమంతప్ప, గొని అశోక్, అశ్వర్థ, ఎల్లప్ప, పోతన్న తదితరులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వేపకంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ప్రతాప్, రామలింగమయ్య, మమత, ఓబులమ్మ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు ముత్తువకుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శిథర్, చంద్ర, సంతోష్, శివయ్య ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

చియ్యేడులో టీడీపీకి షాక్..

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, వార్డు మెంబర్ చిట్ర అశ్విని భర్త చిట్ర సుధాకర్, మాజీ వార్డ్ మెంబర్ రాజప్ప గారి నారాయణ స్వామి, పల్లి మల్లిరెడ్డి, పల్లి సాంబశివారెడ్డి, దుబమ్మ గారి రామాంజినేయులు తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పార్టీలు, కులాలు, మతాలు అనేది లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేదలందరికీ మేలు చేస్తున్నారన్నారు.మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అవుతారన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

రాప్తాడు: మండలంలోని పాలచెర్లకు చెందిన టీడీపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, బొంత రమణా రెడ్డి భార్య రమాదేవి టీడీపీని వీడారు. శుక్రవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. నియోజకవర్గంలో ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బండి శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి, సదానంద రెడ్డి, బిల్లే అభిలాష తదితరులు పాల్గొన్నారు.

రామగిరిలో పరిటాల కుటుంబానికి ఎదురుదెబ్బ

రామగిరి: మండలంలో పరిటాల కుటుంబానికి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన మురళి, లక్ష్మయ్య, నగేష్, నరసింహ తదితర కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అనంతపురంలోని తన స్వగృహంలో వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా పరిటాల కుటుంబం కోసం పని చేశామన్నారు. అయినా ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కర్రా హనుమంత రెడ్డి, మారుతీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పలువురు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పాలగొర్ల నాగరాజు, బోయ నవీన్, రామన్న, నీలకంతా రెడ్డి, సి.రామదాసు, ఎరికల పోతలయ్య, ఎం.ఎ ముత్యాలన్న, సీవీ వెంకటేశులు, చెంచుల ఓబులేసు, చిన్న కుళ్లాయప్ప, పి.యు చిన్న నాగయ్య, పూజారి ఓబుళపతి, ఓబులేసు,పి.యు.సుబ్రమణ్యం ఉన్నారు.

టీడీపీకి గుడ్‌బై..

రాప్తాడు: మండలంలోని గాండ్లపర్తి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కుళ్లాయప్ప, నరసింహులు, కదిరప్ప, కుళ్లాయప్ప, శంకర్, నాగరాజు తదితరులు టీడీపీని వీడారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాగరాజు, డొక్కా విజయ శంకర్ పాల్గొన్నారు.



రాప్తాడు: తోపుదుర్తి చందు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



రామగిరి: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

'దగ్గుపాటి అలజడి సృష్టిస్తున్నారు'

అనంతపురం కార్పొరేషన్: అనంతపురం నియోజకవర్గంలో శాంతిభద్రతలు, అభివృద్ధి కావాలంటే ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డి గెలవాలని జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ప్రశాంతమైన అనంతపురంలో అలజడులు సృష్టిస్తున్నారన్నారు. హత్యా రాజకీయాలు చేయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరపించారు. దగ్గుపాటిపై హత్య కేసు ఉందని, ఇటువంటి వ్యక్తి ఎమ్మెల్యే అయితే నియోజకవర్గంలో హత్యలు, భూకబ్జాలు అధికమవుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు వెన్నపూస రామిరెడ్డి, బీసీ నాయకులు గోగుల పుల్లయ్య, చంద్రశేఖర్ యాదవ్, ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్ల కోసం వృద్ధుల అవస్థలు

చెన్నేకొత్తపల్లి: సామాజిక పింఛన్ల కోసం లబ్ధిదారులు బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. మే నెలకు సంబంధించిన పింఛన్ సొమ్మును ప్రభుత్వం బ్యాంకుల ఖాతాల్లో జమ చేసింది. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల వద్దకు వెళ్లలేక పోతున్నారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ సొమ్మును అప్పులకు జమ చేసుకుంటున్నారని పలువురు పింఛన్‌దారులు వాపోయారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నేకొత్తపల్లిలోని కెనరా బ్యాంకు మేనేజర్‌ను కలిశారు. పింఛన్ మొత్తాన్ని అప్పులకు జమ చేసుకోవద్దని విన్నవించారు. మేనేజర్ స్పందిస్తూ పింఛన్ మొత్తాన్ని అప్పులకు జమ చేయలేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పరీక్షలకు అనుమతించాలని ఆందోళన

అనంతపురం: మెస్‌బిల్లుల చెల్లింపుతో సంబంధం లేకుండా పరీక్షలకు అందరినీ అనుమతించాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పీజీ నాలుగో సెమిస్టర్ విద్యార్థులు శుక్రవారం ఆందోళన చేశారు. ఈ అంశంపై వీసీ ప్రొఫెసర్ కే. హుస్సేన్ రెడ్డి విభాగాధిపతులతో సమీక్ష చేశారు. జగనన్న వసతి దీవెన తమ ఖాతాల్లో పడిన వెంటనే ఫీజులు చెల్లిస్తామనే అంగీకార పత్రం తీసుకుని విద్యార్థులందరికీ హాల్‌టికెట్లు ఇవ్వాలని వీసీ నిర్ణయించారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.